పేదలకు ఉచిత వైద్యం ప్రభుత్వ ఉద్దేశం

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: రాష్ట్రంలో పేదలందరికీ ఉచిత వైద్యమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని కంసాలిబేతపూడి గ్రామ సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరూ జగనన్న ఆరోగ్య సురక్ష సేవలను వినియోగించుకోవాలని కోరారు. అనంతరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూట్రీషన్ స్టాళ్లను ప్రసాదరాజు పరిశీలించి ఆయా పదార్థాలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి ఈ క్యాంపుల ద్వారా మహిళలకు తెలియజేయాలని సూచించారు. తొలుత కంసాలిబేతపూడిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఆకస్మికంగా పరిశీలించారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్, ఓపీ రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ల్యాబ్, వైద్యులకు కేటాయించిన గదులు, ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రం, మందులు ఇచ్చే కౌంటర్, న్యూట్రీషన్ స్టాల్, కంటిపరీక్షా కేంద్రాలను ఆమె సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో ప్రసాద్, తహసీల్దార్ ఫాజిల్, ఎంపీడీఓ ఎన్వీ శివప్రసాద్ యాదవ్, మార్కెట్‌యార్డు చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, సర్పంచ్ బెల్లపు రోజారాణి, మాజీ ఏఎంసీ చైర్మన్ తిరుమాని రామకృష్ణంరాజు, బెల్లపు సత్యనారాయణ, పోలిశెట్టి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కేపీపాలెం సౌత్‌లో

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరు మండలంలోని కేపీపలెం సౌత్ గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. అక్కడ అందుతున్న సేవలను శిబిరానికి వచ్చిన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, వైస్ ఎంపీపీలు కైల సుబ్బారావు, కవురు సీతామహాలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు అల్లం అంజిబాబు, అల్లం చిన్న, కంచర్ల బాబులు, కర్రి ఏసుబాబు, అందే తాత తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యం

యలమంచిలి: ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే



మొగల్తూరు: కేపీపాలెంసౌత్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



యలమంచిలి: అబ్బిరాజుపాలెంలో జరిగిన జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలోని అబ్బిరాజుపాలెం గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఆరోగ్యంగా జీవించాలనే జగనన్న రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. శిబిరంలో డాక్టర్ చంద్రరేఖ, డాక్టర్ ఎస్ భారతిరాణి, డాక్టర్ నక్కా జాన్‌లియో, డాక్టర్ రవి, డాక్టర్ వర్మ 497 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. కళ్లు, గుండె, ఎముకుల సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆరుగురిని ఉన్నత వైద్యం నిమిత్తం రిఫర్ చేశారు. 166 మందికి కళ్ల పరీక్షలు చేసి 83 మందికి కళ్లజోళ్లు, 26 మందికి కళ్ల శస్త్రచికిత్సలు అవసరమవుతాయని గుర్తించారు. 72 మందికి ఆయుష్మాన్ హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు యడ్ల తాతాజీ, పార్టీ మండల కన్వీనర్ పాతూరి బుచ్చిరాజు, సచివాలయ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, సర్పంచ్ కామిశెట్టి సాయిబాబు, ఎంపీటీసీ శిరిగినీడి లక్ష్మీ సునీత, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గాడి దుర్గాప్రసాద్, పార్టీ నాయకులు ఇలపకుర్తి నరసింహారావు, ఉచ్చుల స్టాలిన్, బోనం బులివెంకన్న, శిరిగినీడి రామకృష్ణ, శిరిగినీడి దొరబాబు, శిరిగినీడి నాగభూషణం, పప్పొప్పుల భాస్కరరావు, అడబాల మునేశ్వరరావు, గొల్ల తాతారావు, పప్పొప్పుల శివాజీ, పాల్గొన్నారు.

దిగమర్రులో

పాలకొల్లు అర్బన్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్షా ప్రత్యేక వైద్య శిబిరాలను ప్రతీ గ్రామంలో నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు మండలం దిగమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ శిబిరంలో డాక్టర్లు కేవైఎస్ వర్మ, సంతోష్, అడ్డాల ప్రతాప్‌కుమార్, స్వరూప్, లీనా సుప్రియ 531 మంది రోగులను పరీక్షించి వైద్య సేవలు అందించారు. వీరిలో ఏడుగురికి ఆరోగ్యశ్రీలో శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. 130 కంటిపరీక్షలు నిర్వహించి 10 మందికి క్యాటరాక్ట్ శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. 100 మందికి కళ్ల జోళ్లు అందించడానికి చర్యలు తీసుకున్నారు. సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, దెందులూరు పార్టీ పరిశీలకుడు యడ్ల తాతాజీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎం.మైఖేల్‌రాజు,చిట్టూరి ఏడుకొండలు, డీటీడీసీ బాబు, కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, మండెల నాని, కవురు భాస్కరబాబు, దిగమర్రు, పెదమామిడిపల్లి ఉపసర్పంచ్‌లు కొండేటి మల్లికార్జునరావు, యాండ్ర గోపి తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందుతున్నాయని పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి(వాసు) అన్నారు. మండలంలోని ఓడూరు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బుర్రా రవికుమార్ అధ్యక్షతన ఎంపీపీ వాసు ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాలకు చాలా ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. అనంతరం డీఆర్‌ఓ కె.కృష్ణవేణి, ప్రత్యేకాధికారి ఏఎస్ రామస్వామి క్యాంపును సందర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డీవీఎస్ అశోక్‌వర్మ, వైస్ ఎంపీపీ ఈది అనిత, ఉపసర్పంచ్ ఇందుకూరి సాయిరాజు, ముప్పిడి శ్రీను, కొడమంచిలి రూతమ్మ, గ్రామకమిటీ అధ్యక్షుడు చిలువూరి హరి వెంకట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి రక్ష

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి జగనన్న ఆరోగ్య సురక్ష పేదల వైద్యానికి రక్షగా నిలుస్తుందని ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య అన్నారు. మంగళవారం ఆచంట మండలం వల్లూరు జగనన్న ఆరోగ్య సురక్షను నిర్వహించారు. రాష్ట్రంలో విద్య, ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరసింహ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి జీవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

పెనుగొండలో

పెనుగొండ సచివాలయం -01లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్షను నిర్వహించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార స్టాల్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. వైద్యుల, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు వందలాదిగా వచ్చిన వృద్ధులు, రోగులకు వైద్య సహాయం అందిస్తూ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోడూరి గోవర్ధన, సర్పంచ్ నక్కా శ్యామలా సోనీ, ఎంపీటీసీ సభ్యులు మద్దింశెట్టి లక్ష్మీ, పంచాయతీ సభ్యులు చేవూరిశ్రీదేవి, కాకి బాల సత్యప్రభాకర్, చిట్నీడి రామస్వామి, చిట్టూరి పూర్ణ చంద్రశేఖర్, తహసీల్దార్ జి.గురుమూర్తి రెడ్డి, ఎంపీడీఓ సుండం శ్రీనివాస దొర తదితరులు పాల్గొన్నారు.



పెనుగొండ: వల్లూరులో జగనన్న ఆరోగ్య సురక్షలో పౌష్టికాహారాన్ని రుచి చూస్తున్న ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య



నరసాపురం రూరల్: కంసాలిబేతపూడి గ్రామ సచివాలయం వద్ద సేవల గురించి ఆరా తీస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి



పెనుమంట్ర: ఓడూరులో ఆరోగ్యసురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి(వాసు)

క్లుప్తంగా

నేడు కాపవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష

పాలకొల్లు అర్బన్ : మండలంలోని కాపవరంలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జగనన్న ఆరోగ్య సురక్షా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సంగాని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరోగ్య సురక్ష సర్వేలో గుర్తించిన రోగులంతా వైద్య శిబిరానికి వచ్చి వైద్య నిపుణులతో పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. శిబిరంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు(గోపి) పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

విభిన్న ప్రతిభావంతులను హేళన చేయడం నేరం



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న నాగరాజు

పాలకొల్లు సెంట్రల్: విభిన్న ప్రతిభావంతులను హేళనగా మాట్లాడడం, హేళనగా చూడడం చట్టరీత్యా నేరమని పట్టణ బార్ అసోసియేషన్ సెక్రటరీ వేదాల నాగరాజు అన్నారు. మంగళవారం విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా స్థానిక అంజలి మానసిక వికలాంగుల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు చట్టాలపై అవగాహన చేసుకోవాలన్నారు. వారికున్న చట్టాలగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గూడపాటి సత్య, పిట్టా రాజ్‌కుమార్, కేబీ శ్రీనాథ్, ఎంబీ రాజు, కె. ఆశాజ్యోతి, ఆర్.హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

13న మెగా జాబ్‌మేళా

నరసాపురం: స్థానిక శ్రీ సూర్యా కళాశాలలో శుక్రవారం సూర్యా విద్యాసంస్థలు, వికాస సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు కళాశాల కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మాజీ చెప్పారు. టీసీఎస్, ఐసీఐసీఐ, ఇన్నోవా తదితర 10 ఎంఎన్‌సీ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్‌లతో జాబ్‌మేళాకు హాజరుకావాలని చెప్పారు. ఆసక్తి ఉన్న ఉద్యోగార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మోగల్లులో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే

పాలకోడేరు: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి ముందు మోగల్లు గ్రామ సచివాలయం 1 పరిధిలో మంగళవారం వలంటీర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తున్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరి పేర్లు, వారి అనారోగ్య వివరాలు యాప్‌లో నమోదు చేస్తున్నారు. నమోదైన వెంటనే వీరికి మెడికల్ షీట్ జనరేట్ అవుతుంది. దాని ఆధారంగా వైద్యులు సురక్ష శిబిరంలో వైద్యం చేస్తారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీలు సునంద, ఇందిర ఏఎన్‌ఎంలు ధనలక్ష్మి, ఉషారాణి, ఉషా సుందరి, ఆశా వర్కర్లు సత్యవతి, చంటమ్మ, వలంటీర్ కోలా గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కేఆర్‌లో 24 గంటల హ్యాకథాన్

సాక్షి, భీమవరం: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 19, 20 తేదీల్లో హ్యాకథాన్ ఓవర్ ఫ్లో-23 పేరిట 24 గంటల హ్యాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కేవీ మురళీకృష్ణంరాజు చెప్పారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు తమ ప్రతిభ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు హ్యాకథాన్ దోహదపడుతుందన్నారు. కళాశాల డైరెక్టర్ ఎం.జగపతిరాజు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

సాక్షి, భీమవరం: భీమవరం టుటౌన్ ఏరియాలోని చెట్టుకింద సాయిబాబా గుడివీధికి చెందిన ఎ రోషిరెడ్డి అదృశ్యమైనట్లు అతని భార్య ధనలక్ష్మి పిర్యాదు చేసినట్లు టుటౌన్ ఎస్సై ఫణిమోహన్ మంగళవారం చెప్పారు. తామంతా ఈనెల 4న ఖమ్మం వెళ్లి తిరిగి భీమవరం రాగా తమను ఆటోలో ఇంటికి పంపించిన తన భర్త అప్పటినుంచి ఇంటికి రాకపోవడమేగాక ఎటువంటి సమాచారం లేదు. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించింది.

సామాజిక చైతన్యం తీసుకురండి

ఆకివీడు: పట్టణ పేదరిక నిర్మూలన మిషన్(మెప్మా) ఆర్పీలు ప్రజల సామాజిక చైతన్యం కోసం కృషి చేయాలని ఆకివీడు రూరల్ సీఐ కె.సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి నివాసంలో మంగళవారం ఆర్పీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ మాట్లాడుతూ బ్యాంకులు, ఏటీఎంలో మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలన్నారు. మహిళా సాధికారతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళల చైతన్యానికి ప్రభుత్వం పనిచేస్తోందని, డ్వాక్రా, మెప్మాల ద్వారా మరింత కృషి చేయాలని తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతు విజయ్ కుమార్ సూచించారు. కార్యక్రమంలో ఆర్పీల సంఘ అధ్యక్షురాలు కృష్ణవేణి, భారతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

7న ఎమ్మార్పీఎస్ విశ్వరూప మహాసభ

పాలకొల్లు సెంట్రల్: రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జ్ పసుపులేటి చినబాబు అన్నారు. మంగళవారం పట్టణంలో మార్కెటింగ్ యార్డు ఆవరణలో జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వర్గీకరణ చేయాలంటూ నవంబర్ 7న హైదరాబాద్‌లో విశ్వరూప మహాసభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహాసభ విజయవంతం చేయడానికి ప్రతీ నియోజకవర్గంలో పాదయాత్రలు, మోటర్ సైకిల్ యాత్రలు చేయాలని కోరారు. అనంతరం మహాసభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాలం వెంకటేశ్వరరావు, గరికపూడి జేమ్స్, సత్య ఝాన్సీ లక్ష్మీ, పలివెల పైడి, కనబల పెద్దిరాజు, టి.శ్రీను, బి.ప్రభాకర్, కొండేటి వరదరాజులు, ఎస్.తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పార్టీలకతీతంగా సీఎం జగన్ పాలన



ఆచంట ఎంపీపీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీంద్రనాథ్

పెనుగొండ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కుల, మత, వర్గ, పార్టీలకతీతంగా పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం ఆచంట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్ అత్యవసర సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. సంక్షేమ పాలనలో, అభివృద్ధిలోనూ పారదర్శకంగా ముందుకు సాగుతున్నారన్నారు. నిధులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకతీతంగా కలిసి ముందుకు సాగాలని కోరారు. పలు తీర్మానాలు ఆమోదించారు. కార్యక్రమంలో ఎంపీపీ దిగమర్తి సూర్యకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పలపాటి సురేష్ బాబు, వైస్ ఎంపీపీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలపై తల్లిదండ్రుల శ్రద్ధ అవసరం

పాలకొల్లు సెంట్రల్: ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చేలా ఇంటి వద్ద తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి-2 గంగాధర శర్మ అన్నారు. మంగళవారం స్థానిక జీవీఎస్ వీఆర్ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగాధర శర్మ మాట్లాడుతూ మీ పిల్లలను స్కూల్‌కు పంపితే సరిపోతుందని వారిని ఉన్నతమైన విద్యార్థిగా తీర్చిదిద్దే బాధ్యత తమదేనని అన్నారు. అంతేకాకుండా మీ పిల్లల విద్యకు అవసరమైన పుస్తకాలు, భోజనం, దుస్తులు అన్ని ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు. ఉదయం రాగిజావ, చిక్కీలు, రోజు గుడ్డు వంటి ఆరోగ్యకరమైన పోషకాహారాన్ని కూడా అందిస్తుందన్నారు. అనంతరం విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాయపూడి భవానీప్రసాద్, ఉపాధ్యాయులు, పేరెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ప్రొగ్రెస్ కార్డులను అందిస్తున్న ఎంఈఓ శర్మ

రుణం పేరుతో టోకరా

ఉండి: మండలంలోని ఉణుదుర్రు గ్రామానికి చెందిన ఎం.నాగ వెంకట దుర్గారావు అనే వ్యక్తి ఆన్‌లైన్ మోసానికి గురై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో కిరాణా షాపు నడుపుకుంటున్న నాగ వెంకట దుర్గారావుకు ఫేస్‌బుక్‌లో అకౌంట్ ఉంది. దానిలో ఓ బ్యాంక్ ఏటీఎం పెట్టుకోవాలనుకుంటే క్లిక్ చేయండి అని ఓ యాడ్ రావడంతో అతని కుమారుడు దానిపై క్లిక్ చేశాడు. అనంతరం వివరాలు నమోదు చేశాడు. అవతలవైపు నుంచి సెల్: 82932 70562 నంబర్ నుంచి ఫోన్ చేసి ఏటీఎం పెట్టుకునే వారికి రూ.5 లక్షలు వ్యక్తిగత లోన్ ఇస్తామని, దానికి కమీషన్‌గా రూ.91,250 చెల్లించాలని చెప్పడంతో ఫోన్‌పే ద్వారా సదరు వ్యక్తికి నగదు బదిలీ చేశారు. అప్పటి నుంచి అవతలవైపు వ్యక్తి ఫోన్ స్విచ్ఛాఫ్ చేయడంతో మోసపోయానని గ్రహించిన నాగ వెంకట దుర్గారావు పోలీసులను ఆశ్రయించాడు. ఎస్సై కె.గంగాధరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు

నరసాపురం: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం పట్టణంలోని 19వ వార్డులో మంగళవారం ముదునూరి గడపగడపకు మన ప్రభుత్వం రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ప్రతీ కుటుంబాన్ని పలకరించిన ఆయన వారి కష్టసుఖాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్ల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తెల్లరేషన్‌కార్డు దారులైన ప్రతీ కుటుంబానికి రూ 2 నుంచి రూ 3 లక్షలు వరకూ వివిధ రూపాల్లో సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి వారికి లబ్ధి చేకూర్చారని వివరించారు. కరోనా కష్టంతో కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేశామని చెప్పారు. సంక్షేమంతో పాటుగా అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేశామని, ఒక్క నరసాపురం నియోజకవర్గంలోనే రూ 3,300 కోట్ల అభివృద్ధి పనులకు స్వయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంకురార్పణ చేశారన్నారు. 19వవార్డులోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు రూ.20 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. అనంతరం వార్డులో రూ.13 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు, రూ.15 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, కౌన్సిలర్లు కేసరి గంగరాజు, కావలి నాని, మల్లాడి బుజ్జి, గోరు రమాదేవి, పార్టీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, మండల అధ్యక్షుడు దొంగ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



19వ వార్డులో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

'జగనన్నే మా జీవనజ్యోతి' పోస్టర్ విడుదల



కట్టుపాలెంలో జగనన్నే మా జీవనజ్యోతి పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

యలమంచిలి: పాలకొల్లులో గాంధీ బొమ్మల సెంటర్లో ఈ నెల 14న జగనన్నే మా జీవనజ్యోతి పేరిట నిర్వహించనున్న కాగడాలు, కొవ్వొత్తుల ప్రదర్శన పోస్టర్‌ను మంగళవారం కట్టుపాలెం గ్రామంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ముద్దాడ గణేష్ భవాని, మండల అధ్యక్షులు పొన్నమండ ముత్యాలరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ముద్దాడ గణేష్ భవాని మాట్లాడుతూ 140 బీసీ కులాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. బీసీ వర్గానికి చెందిన వారంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి



వెంకట్రామపురంలో సూచనలు చేస్తున్న జోనల్ మలేరియా అధికారి సుబ్రహ్మణ్యేశ్వరి

పెనుగొండ: డెంగీ జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు గ్రామాల్లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని జోనల్ మలేరియా అధికారి బి.సుబ్రహ్మణ్యేశ్వరి అన్నారు. మంగళవారం పెనుగొండ మండలం వెంకట్రామపురంలో దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డెంగీ నివారణ చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ నర్స్ బి.ఉమాదేవి, హెల్త్ సూపర్‌వైజర్ ఎ.ఉమామహేశ్వరరావు, కార్యదర్శి కె.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీల దొంగ అరెస్టు

సాక్షి, భీమవరం: వాహనాల్లో బ్యాటరీలు దొంగిలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు మంగళవారం భీమవరం టుటౌన్ సీఐ జి.శ్రీనివాస్ చెప్పారు. టుటౌన్ పరిధిలోని రాయలం, బైపాస్ రోడ్డు ప్రాంతాల్లోని లారీలు, ట్రాక్టర్లలోని బ్యాటరీలను పాలకోడేరు మండలం మోగల్లు గ్రామానికి చెందిన పి మణికంఠ దొంగిలించడంతో కేసు నమోదు చేసి మణికంఠను అరెస్టు చేసినట్లు సీఐ శ్రీనివాస్ చెప్పారు.